# మహాశివరాత్రిపర్వము

యుగాధిపతి మహాకాలస్వరూపుడైన పూజ్య వేదమూర్తి, తపోనిష్ఠ, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మాచార్యగురుదేవుల జన్మశతాబ్ది సమారోహాన్ని (2011 వసంతపంచమి) పురస్కరించుకొని గురుదేవులు ఆశించిన యుగనిర్మాణయోజనకు దోహదం చేయు ఈ శివరాత్రిమహాపర్వాన్ని సామూహికంగా అన్ని ప్రాంతాలవారు ఒకేవిధంగా చేసుకోవటానికి వీలుగా గురుదేవులచే అందించబడిన మహాశివరాత్రి ఉపాసనావిధానాన్ని ఈ క్రిందివిధంగా చేసుకోవాలి.

**శివరాత్రి మాహాత్మ్యము** : మహాశివరాత్రి శివదేవుని ప్రసన్నం చేసుకోవటానికి ప్రసిద్ధిమైనది. శివ అంటే శుభం, శంకర అంటే కళ్యాణకారకుడు అని అర్థము. శివుని ప్రసన్నం చేసుకోవాలంటే కచ్చితంగా మనం ఆయనకు అనుగుణంగా తయారుకావాలి. సూత్రం - శివోభూత్వా శివం యజేత్ అనగా శివుడిగా తయారై శివపూజ చేయుము. అప్పుడే ఆయన కృపాకటాక్షణాలు మనకు లభిస్తాయి. శివునిపట్ల ప్రజలలో చాలా ఆకర్షణ వున్నది. శివరాత్రి పర్వదినాన్ని సామూహిక కార్యక్రమంగా సమాజంలో వ్యాపించియున్న భ్రమలను నివారిస్తూ శివుని మాహాత్మ్యానికి అనుగుణంగా ప్రజలలో శ్రద్ధను మేల్కొల్పాలి. ఇలా చేయడం వలన వ్యక్తిగత పుణ్యంతోపాటు లోకకళ్యాణం జరుగుతుంది.

శివలింగానికి అర్థము శుభానికి ప్రతీక అని. శివుని స్థాపన లింగరూపంలో చేస్తాము. శివుడు తాను కఠినంగా వుంటూ, ఇతరులపట్ల ఉదారంగా వుంటాడు. ఇది ఆధ్యాత్మిక సాధకులకు ఆదర్శసూత్రము. సొంతానికి కనీస అవసరాలతో సరిపెట్టుకొని ఇతరులకు అమూల్యమైన కానుక లివ్వడము, స్వయంగా ఆ కనీసంలోనే ఆనందంగా వుండటం, శివతత్త్వానికి ప్రామాణికసూత్రము.

శివునికి మత్తుపదార్థాలను సమర్పించడము పరిపాటి. మాదకద్రవ్యాలు సేవించడం అనర్థదాయకం. అయితే వాటిలోకూడా ఔషధీగుణాలున్నాయి. వాటిని శివునికి అర్పించడంలో గల అర్థము ఏమిటంటే శుభ-ఉపయోగం కోసం స్వీకరించడము, అశుభాన్ని వ్యసనాల రూపంలో త్యాగం చేయడ మనే అంతరార్థ ప్రేరణలు శివుని విగ్రహంలో దాగివున్నాయి. త్రినేత్రంతో - కామదహనం, శిరస్సుపై చంద్రుడు - మానసిక సమతుల్యత, గంగ - జ్ఞానప్రవాహము, భూతాది వెనుకబడిన వర్గాలకు స్నేహాన్ని అందించడము లాంటి అనేక రహస్యాలు శివతత్త్వంలో దాగివున్నాయి.

**పూర్వవ్యవస్థ** : శివరాత్రి సామూహిక కార్యక్రమంలో వేదికపై శివపరివారం, అన్ని గణాలు వున్న పటాన్ని అందంగా అలంకరించాలి. పూజావిధానంలో షట్కర్మలనుండీ రక్షావిధానం వరకు కార్యక్రమం నిర్వహించాలి. తర్వాత పూజ ఈ క్రిందివిధంగా చెయ్యాలి.

**శివ ఆవాహన** : కళ్యాణకారక శక్తులకు మూలం అయిన మహాదేవుడు - మహాకాలుడు శివభగవానుని ఆహ్వానించాలి. భక్తులు పిలిచిన వెంటనే పరమ కృపాళుడు యుగపరివార ప్రవాహరూపంలో ప్రత్యక్షమై, మా పూజను స్వీకరిస్తాడు అని భావన చేయాలి.

**ఓం రుద్రా: స గ్వంగ్ సృజ్యపృథివీం, బృహజ్జ్యోతి: సమీధిరే ।**

**తేషాం భాసురజస్రఉ, ఇచ్ఛుక్రో దేవేషు రోచతే ॥ ॥ 11.54॥**

**ఓం యాతే రుద్ర శివా తనూ: శివా విశ్వాహ భేషజీ ।**

**శివా రుతస్య భేషజీ, తయా నో మృడ జీవసే ॥**

**ఓం శ్రీ శివాయ నమ: । ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి ॥.**

**శివ పరివార ఆవాహన** : శివపరివారం ఆదర్శమైనది. అందరూ మంచి వ్యక్తిత్వం గలవారు.
భవానీ శివుని అర్థాంగి, అసురనికందిని.

**ఓం హిమాద్రి తనయాం దేవీం, వరదాం శంకర ప్రియామ్ ।**

**లమ్బోదరస్య జననీం, గౌరీమావాహయామ్యహమ్ ॥**

స్వామి కార్తికేయుడు శివుని జ్యేష్ఠపుత్రుడు, దేవ సేనాపతి.

**ఓం యదక్రన్ధ: ప్రథమం జాయమాన, ఉ౭ద్యన్త్సముద్రాదుత వా పురీషాత్ ।**

**శ్యేనస్య పక్షా హరిణస్య బాహూ, ఉపస్తుత్యం మహిజాతం తే అర్వన్ ॥ 29.12**

గణపతి శివుని కనిష్ఠపుత్రుడు, ప్రథమపూజ్యుడు.

**ఓం లమ్బోదర! నమస్తుభ్యం, సతతం మోదకప్రియ ।**

**నిర్విఘ్నం కురు మే దేవ, సర్వకార్యేషు సర్వదా ॥**

<u>గణ ఆవాహన</u> : శివగణాలు ఆయన కార్యాలకు సమర్పితమైన వ్యక్తిత్వం గలవారు. ప్రధానగణం వీరభద్రుడు. వీరత్వం అభద్రతగా వుండకూడదు. భద్రత భయపడకూడదు. అప్పుడే శివత్వ స్థాపన జరుగుతుంది. ఈ ప్రేరణే శివగణాల నుండి పొందవచ్చు. శివానుయాయులుగా తయారుకావటానికి కావల్సిన ప్రవృత్తుల ప్రవాహం ఉప్పొంగుతున్నట్లు, అవి మాచేత పూజింపబడి మాకు ఉపయోగకరంగా తయారవుతున్నట్లు భావన చేయాలి.

**ఓం భద్రో నో అగ్నిరాహుతో భద్రారాతి: సుభగ భద్రో అధ్వర: । భద్రా౭ ఉత ప్రశస్తయ: ॥ 15.38**

తరువాత శివునికి, శివ పరివారానికి, గణాలకు పురుషసూక్తంతో షోడశోపచారపూజ చేయాలి. బిల్వదళాలను ఈ క్రింది మంత్రంతో అర్పించాలి.

**ఓం త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం చ త్రిధాయుధమ్ ।**

**త్రిజన్మపాపసంహారం బిల్వపత్రం శివార్పణమ్ ॥**

**దర్శనం బిల్వపత్రస్య, స్పర్శనం పాపనాశనమ్ ।**

**అఘోరపాపసంహారం బిల్వపత్రం శివార్పణమ్ ॥**

తర్వాత చేతులు జోడించి దేవాధిదేవుని ప్రార్థించాలి.

**ఓం నాగేన్ద్రహారాయ త్రిలోచనాయ, భస్మాంగరాగాయ మహేశ్వరాయ ।**

**నిత్యాయశుద్ధాయ దిగమ్బరాయ, తస్మై నకారాయ నమశ్శివాయ ॥**

**మందాకినీ సలిలచన్దన చర్చితాయ, నన్దీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ ।**

**మన్దారపుష్పబహుపుష్ప సుపూజితాయ, తస్మై మకారాయ నమశ్శివాయ ॥**

**శివాయ గౌరీ వదనాబ్జవృన్ద, సూర్యాయ దక్షాధ్వరనాశకాయ ।**

**శ్రీనీలకణ్ఠాయ వృషధ్వజాయ, తస్మై శికారాయ నమశ్శివాయ ॥**

**వశిష్ఠకుమ్బోద్భవ గౌతమార్యమునీన్ద్ర దేవార్చిత శేఖరాయ ।**

**చన్ద్రార్కవైశ్వానరలోచనాయ, తస్మై వకారాయ నమశ్శివాయ ॥**

**యజ్ఞస్వరూపాయ జటాధరాయ, పినాకహస్తాయ సనాతనాయ ।**

**దివ్యాయదేవాయ దిగమ్బరాయ, తస్మై యకారాయ నమశ్శివాయ ॥**

<u>అశివ త్యాగ సంకల్పం</u> : అశుభతత్వాలకు కూడా శుభయోగం సంభవమే. కొన్ని ఔషధాలలో మత్తు మరియు విషం కూడా వుంటుంది. వాటిని వ్యసనంగా మార్చుకోకూడదు. ఔషధాలుగా మాత్రమే వాడి వదిలేయాలి. శివునికి సమర్పించాలి. అశుభానికి వుపయోగించరాదని సంకల్పం చేయాలి.

**ఓం అమఙ్గళానాం శమనం, శమనం దుష్కృతస్య చ ।**

**దు:స్వప్ననాశనం ధన్యం, ప్రపద్యే౭హం శివం శుభమ్ ॥**

తర్వాత అశివ త్యాగసంకల్పం చేయాలి.

**...........నామాహం శివరాత్రి పర్వణి భగవత: శివప్రీతయే తత్సన్నిధౌ అశివ-చిన్తన-ఆచరణ-వ్యవహార త్యాగానాం నిష్ఠాపూర్వకం సంకల్పమహం కరిష్యే । తత్ప్రతీకరూపేణ ......... దోషం త్యక్తుం సంకల్పయిష్యే ॥**

సంకల్పపుష్పాతలను అందరూ పుష్పాంజలిరూపంలో శివునికి సమర్పించాలి. తరువాత దీపయజ్ఞ, యజ్ఞాది కృత్యాలను నిర్వహించి కార్యక్రమాన్ని పూర్తిచేయాలి.